TIMES OF VARTHA (10-03-24)F_times of varha main (13-2).qxd 3/10/2024 6:05 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక


తెలంగాణ | ఆదివారం, 10 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 245 | పేజీలు 06 | వెల : 6/-


## ఆర్టీసీ ఉద్యోగులకు 21% ఫిట్‌మెంట్

- ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం
- ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి ..
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ప్రకటించింది. 21 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయడానికి శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బస్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2017 పీఆర్సీ, 2021 పీఆర్సీ ప్రకారం వేతనాలను సవరించాలని ఆర్టీసీ ఉద్యోగులు చేసిన అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1న 21 శాతం ఫిట్‌మెంట్‌తో 2017 పేమెంట్ రివిజన్ కమిషన్ అమలు చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఏప్రిల్ 1, 2017 నుంచి 31.1 శాతం డీఏ కలిపి 21 శాతం ఫిట్‌మెంట్‌తో సర్దుబాటు చేసిన జీతం ఈ ఏడాది జూన్ 1 నుంచి చెల్లిస్తామని చెప్పారు. 2017లో పేస్కేల్ బకాయిలు ఏమైనా ఉంటే పదవీ విరమణ సమయంలో ఎలాంటి వడ్డీ మినహాయింపు లేకుండా చెల్లిస్తారని తెలిపారు. '2017 పేస్కేల్‌ను 21 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయడం వల్ల ఏటా రూ. 418.11 కోట్లు అదనపు భారం పడుతుందని అంచనా వేశామని' మంత్రి పేర్కొన్నారు. కొత్త పేస్కేల్ 2017 పేస్కేల్‌లోని 42,057 మంది ఉద్యోగులకు, ఏప్రిల్ 1,



2017న పదవీ విరమణ పొందిన 11,014 మంది ఉద్యోగులకు కలిపి మొత్తం 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు.

## ఆధునిక యుగంలో.. యువత అనాగరిక ఆలోచనలు

- గుడిలో కులాంతర ప్రేమ వివాహం..
- భువనగిరి రూరల్ పోలీసులకు ఆశ్రయించిన ప్రేమ జంట.
- అత్తమామల వేధింపులకు తాళలేక పల్లేర్ల భూమిక ఆత్మహత్యయత్నం
- ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతూ భూమిక మృతి
- ఊరు విడిచి పరారైపోయిన భర్త అత్త మామలు.
- ప్రమాదం లేని మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ భర్త మనోహర్
- చీమల కొండూరు గ్రామంలో విషాదఛాయలు
- సంఘటన స్థలానికి చేరుకున్న భువనగిరి ఏసిపి రవి కిరణ్ రెడ్డి
- కేసు నమోదు చేసుకొని విచారణ

6లో..

## తెలంగాణలో పొత్తుల్లేవ్

కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవడం లేదని కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒంటరిగానే బరిలోకి దిగుతోందని మరోసారి తేల్చి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ సిట్టింగ్ స్థానాలతో పాటు ఈ సారి మరో ఆరు సీట్లులో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.బిజెపి అభ్యర్థుల మొదటి జాబితాలో తెలంగాణలో 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించామని, మిగితా 8 మంది అభ్యర్థుల పేర్లను పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం తర్వాత ప్రకటిస్తామని పేర్కొన్నారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాను కలిసి మిగిలిన 8 మంది అభ్యర్థులపై చర్చిస్తానని తెలిపారు. ఈనెల 11న ఆరుగురు అభ్యర్థులు, తరువాత మిగతా అభ్యర్థులను పేర్లు ప్రకటిస్తామన్నారు. పార్టీలో చేరికలు అనేవి నిరంతర ప్రక్రియని వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి హ్యాట్రిక్ కొడుతోందని ధీమా వ్యక్తం చేశారు.

## మహిళలకు లక్ష కోట్ల రుణాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లోని మహిళలను మహాలక్ష్మిలు గా గుర్తించి గౌరవిస్తున్నాదని, ఈ ఐదు సంవత్సరాల్లో ఎస్‌హెచ్‌జి మహిళలకు వ డ్డీ లేకుండ లక్ష కోట్ల రూపాయలను పంపిణీ చేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు సంబంధించి అంశంపై ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లుగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఈనెల 12 న హైదరాబాద్లో వడ్డీలేని రుణాల పథకాన్ని డ్వాక్రా మహిళ కొరకు తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడించా రు. సమాజంలో సగ భాగం ఉన్న మహిళల ను ఆర్థికంగా చేయుతను అందించి, ఆర్థిక స్వాలంభన కల్పించడానికి ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు.మహిళలను వ్యాపార వేత్తలుగా కాదు, పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడానికి మైక్రో స్మాల్ ఇండస్ట్రీ పార్కులను సై తం త్వరలోనే తీసుకువస్తున్నామని వెల్లడించారు. విద్యుత్ డిమాండ్ తగిన విధంగా ఏ ర్పాట్లు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాలుగు నెలల్లో ఎక్కువ విద్యుత్తును సరఫరా చేసిందని, రాష్ట్ర చరిత్రలో ఈ నెల 8న 15,623 మెగావాట్ల విద్యుత్తును అత్యధికంగా సరఫరా చేశామని భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు.

## కబ్జాలపై ఉక్కుపాదం మోపుతాం..

# మూసీని ప్రక్షాళన చేస్తాం..

- ఫాంహౌస్ ఇటుకలు కూడా మిగలవు!
- మమ్మల్ని టచ్ చేస్తే కార్యకర్తలు ఊరుకోబోరు: సీఎం రేవంత్‌రెడ్డి
- కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మనండి.. ఎవరెవరికి ఉద్యోగాలిచ్చామో చెప్తాం
- తెలంగాణ 2050 పేరిట రాష్ట్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరి యత్నాలు.. అలాంటి వారికి నగర బహిష్కరణ శిక్ష
- 400 సీట్లు గెలుస్తామంటున్న బీజేపీకి ఇతర రాష్ట్రాల్లో పొత్తులెందుకని ప్రశ్న
- బైరామల్‌గూడలో ఫ్లైఓవర్, నాచారం ఎస్టీపీలను ప్రారంభించిన సీఎం
- కండ్లకోయ వద్ద ఎన్ హెచ్‌బీ 44పై ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు శంకుస్థాపన
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామని కొందరు ప్రగల్భాలు పలుకుతున్నారని.. తమ కార్యకర్తలు తలచుకుంటే కేసీఆర్ ఫాంహౌజ్ గోడలే కాదు ఇటుకలు కూడా మిగలవని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చే మొనగాడు రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, రాష్ట్రం అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి, మెట్రో విస్తరణకు అడ్డుపడేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని.. అలాంటి వారిని నగరం నుంచి బహిష్కరించాల్సి వస్తుందని హెచ్చరించారు. శనివారం హైదరాబాద్‌లోని బైరామల్ గూడ వద్ద రూ.194 కోట్లతో నిర్మించిన రెండో లెవెల్ ఫ్లైఓవర్‌ను.. ఉప్పల్ నల్ల చెరువు, నాచారం పెద్ద చెరువుల వద్ద నిర్మించిన మురుగు నీటిశుద్ధి కేంద్రాల (ఎస్టీపీల)ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి డెయిరీఫాం రోడ్ వరకు రూ.1,580 కోట్లతో నిర్మించనున్న ఎలివేటెడ్ డబుల్ డెక్కర్ కారిడార్‌కు కండ్లకోయలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో రేవంత్ ప్రసంగించారు.

"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని కొందరు మాట్లాడుతున్నారు. మేం అల్లాటప్పాగా అడుక్కుని, అయ్య పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చిన వాళ్లం కాదు. రైతుబిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే మీ కళ్లు మండుతున్నాయా? అసలు మా ప్రభుత్వాన్ని కూల్చే మొనగాడు రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారా?ప్రభుత్వాన్ని, నన్ను టచ్ చేస్తే మా కార్యకర్తలు మీ కళ్లలో కారం కొడతారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీలో ప్రతిపక్షాలు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. మేం మంచివాళ్లం. రాజ్యాంగ విలువలను కాపాడేవాళ్లం. కాబట్టే మీరు మాట్లాడగలుగుతున్నారు.

### అసెంబ్లీకి రమ్మను.. అన్నీ చెప్తాం..

ప్రతిపక్షాలు ప్రజాసమస్యలపై మాట్లాడకుండా, ధర్నాలు చేయకుండా కేసీఆర్ ధర్నాచౌక్‌ను ఎత్తేశారు. నేడు ఆయన బిడ్డ కవిత ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తూ మహిళల మీద ప్రేమ ఒలకబోస్తున్నారు. మా 90 రోజుల పాలనలో 28వేల ఉద్యోగాలు భర్తీ చేస్తే.. అందులో 43శాతం మహిళలకు ఇచ్చాం. మీ అయ్యను అసెంబ్లీకి పంపిస్తే.. ఎవరెవరికి ఉద్యోగాలు ఇచ్చామో పేర్లతో సహా చెప్తాం. బీఆర్ఎస్ మం త్రివర్గంలో ఒక్క మహిళకు కూడా అవకాశం ఇవ్వనినాడు తండ్రిని అడగని కవిత ఇప్పుడు మహిళల గూర్చి మాట్లాడటం విడ్డూరంగా ఉంది.

### మేడిగడ్డ పాపం మాకు అంటగడతారా?

లక్షన్నర కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు మూడేళ్లకే కూలిపోయే పరిస్థితికి చేరాయి. దీనిపై నిపుణుల సలహాలు తీసుకుని ముందుకెళ్తాం. కానీ బీఆర్ఎస్ నేతలు వెంటనే మరమ్మతులు చేయాలంటూ ఆ పాపాన్నంతా మాకు అంటగట్టాలని చూస్తున్నారు. హరీశ్‌రావు మేడిగడ్డకు రమ్మంటే రారు. అసెంబ్లీలో మైక్ ఇచ్చినప్పుడు మాట్లాడరు. కానీ బయట ప్రభుత్వాన్ని బదనాం చేసే మాటలు మాట్లాడుతారు.

### బీజేపీకి పొత్తులు ఎందుకు?

లోక్‌సభ ఎన్నికల్లో 400సీట్లు గెలుస్తామని పదే పదే చెప్తున్న ప్రధాని మోదీ.. ఎన్డీయే కూటమిలోకి కొత్త భాగస్వాములను ఎందుకు చేర్చుకుంటున్నారు? పక్క రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌తో, బిహార్‌లో నితిశ్‌తో, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌తో, ఇతర రాష్ట్రాలతో మరికొందరితో పొత్తులు పెట్టుకోవడానికి ఎందుకు తాపత్రయ పడుతున్నారు? బీజేపీ కాలం చెల్లింది. దేశంలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందని వారికి అర్థమైంది.

### ఎంపీలు ఉంటే అభివృద్ధి సాధ్యం

అసెంబ్లీ ఎన్నికల్లో చాలాచోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీలు గెలవాలి. అప్పుడే అభివృద్ధి పూర్తిగా సాధ్యమవుతుంది. ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది. కేంద్ర, రాష్ట్ర నిధులతో మరింతగా అభివృద్ధి జరుగుతుంది.." అని రేవంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మైనంపల్లి రోహిత్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మిగతా 6లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
10-03-2024


## కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా



**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో దేశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. శనివారంనాడు ఆయన తన పదవికి రాజీనామా చేశారు. గోయెల్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెంటనే ఆమోదించారు. అయితే గో యెల్ తన రాజీనామాకు కారణాలు ప్రకటించలే దు. ఆయన పదవీ కాలం 2027 వరకు ఉన్నప్పటికీ అనూహ్యంగా మధ్యలోనే వైదొలిగిన తీరు దే శంలో ఇప్పుడు చర్చనీయాంశమైంది. మరో ఐ దారు రోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు ప్రకటన వెలువడనుండగా గోయెల్ రాజీనామా చేయడం పలు రకాల ఊహాగానాలకు కూడా తావిచ్చింది. గోయె ల్ రాజీనామాతో ఇప్పుడు కేంద్ర ఎన్నికల సం ఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఇసి) రా జీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఇప్పటికే ఒక కమిషనర్ పదవి ఖాళీగా ఉంది. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని గోయెల్ చెప్పినట్లు అత్యున్నత స్థాయి అధికారి ఒకరు వెల్లడించారు. ప్రభుత్వం ఆయనను వారించినప్పటికీ తన నిర్ణయంపై ముందుకే వెళ్లారని ఆ అధికారి వివరించారు. ఖాళీగా ఉన్న కమిషనర్ల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అతి త్వరలో నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. కాగా, గోయెల్ 1985 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. నవంబర్ 18, 2022లో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. ఆ తెల్లవారే ఆయనను ఎన్నిల కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది. అయితే ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ కొందరు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే పిటిషన్‌ను ద్విసభ్య ధర్మాసనం తిరస్కరించింది. గోయెల్ నియామకాన్ని సమర్థిస్తూ గత ఏడాది తీర్పు వెలువరించింది.

## కాంగ్రెస్‌లో చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండల రైతుబంధు అధ్యక్షులు భూరెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాదిక్ అలీ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జోనల్ కోఆర్డినేటర్ కు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



పంచాయతి రాజ్ జోనల్ కోఆర్డినేటర్‌గా నియమితులైన మద్ది చంద్రకాంత్ రెడ్డిని శనివారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కి ఆయన అందిస్తున్న సేవలను అధిష్టానం గుర్తించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, లింగారెడ్డి, బాగా రెడ్డి, సుదర్శన్, మైపాల్ రెడ్డి, లింబాద్రి సిద్ధ రాములు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిప్పాపూర్‌లో మల్లికార్జున స్వామి కళ్యాణం

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో మల్లికార్జున స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో కళ్యాణం నిర్మించారు. పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం కనులారా తిలకించారు.

## బిక్కనూరులో ఆశ వర్కర్లకు శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లకు ఎల్సిడీసీ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆశ వర్కర్లు వైద్యాధికారి హెమిమా మాట్లాడుతూ.. ఆశ వర్కర్లు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు. ఎవరి శరీరం పైన మచ్చలు ఉన్న వివరాలు సేకరించాలని ఆమె తెలిపారు. ఈనెల 14 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.



# ఆకేరు విలపిస్తోంది..!

**అక్రమ ఇసుక రవాణాతో అడుగంటిపోతున్న భూగర్భ జలాలు..!**

**వేసవి మొదట్లోనే నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న పరిసర ప్రాంతాల రైతులు..!**

**అక్రమ ఇసుక రవాణా కు అధికారుల అండదండలు ఉన్నాయని ప్రజల ఆరోపణ..!**

**అనుమతుల పేరిట ఇసుక రవాణా అరికట్టాలని ప్రజల విన్నపం..!**





టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఇసుక అనేది విచ్ఛిన్నమైన రాతి, ఖనిజ కణాలతో ఏర్పడిన మిశ్రమం. ఇది ప్రకృతిలో లభించే విలువైన పదర్థం,ఇప్పుడు చర్చ దీని పైనే ...మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు, నర్సింహుల పేట, మండలాల పేరు వినగానే టక్కున గుర్తుకు వచ్చే అంశం ఇసుక రవాణా..(అక్రమ ఇసుక రవాణా) అనుమతుల పేరిట యదేచ్ఛగా కనుమరుగై పోతున్న విలువైన ప్రకృతి సంపద చిన్న గూడూరు,మరియూ నర్సింహులపేట మండలాలలో ఇసుక అనేది ఒక బ్రహ్మ పదార్థం..ఇసుక రవాణా చేసే వాళ్లను సులభంగా కోట్లకు పడగలెత్తించే వ్యాపారం. వ్యాపారులకు మాత్రమే కాదు కొందరు అవినీతి అధికారులకు కాసులు కురిపించే ముడి సరుకు ఈ ఇసుక,మండలాల లోని వివిధ గ్రామాల గుండా అకేరు వాగు ప్రవహిస్తూ అయా ప్రాంతాల రైతుల వ్యవసాయ మరియూ వివిధ గ్రామాల త్రాగు నీటి అవసరాలను తీర్చే కల్ప తరువు కానీ దీని వెనుక ఎన్నో అక్రమ వ్యాపార సామ్రాజ్యాలు ఉన్నాయి. ఇసుకాసుల కోరల్లో చిక్కి ఎందుకూ పనికి రాకుండా ఎండి పోతున్న వాగు,భూగర్భ జలాలను సైతం మింగేస్తున్న అసుర ఘనం ఇసుక తరలించేందుకు ఎప్పుడూ వెనకాడరు. ఇక్కడ వాల్టా చట్ట నిభందనలు వర్తించవు.ఎన్నో వందల ఎకరాలకు వేసవిలో సైతం నీరందించే ఆకేరు అక్రమ ఇసుక రవాణా వల్ల ఎడారి దిబ్బగా మరి రోదిస్తున్న దౌర్భాగ్యపు పరిస్థితి నెలకొంది మండలంలో మండలం లోని కొందరు వ్యక్తులు గ్రూపులుగా ఏర్పడి అందిన కాడికి ఏరు పై ఎగబడి రాత్రి పగలు అనే తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసి ఏరును గుల్ల చేయటం వల్ల ఎరుపై నిర్మించిన చెక్ డ్యాం లు కొట్టుకు పోయిన దుస్థితి మనకు కన్పిస్తుంది,అక్రమ రవాణా కు అనుమతులు అనే పేరు పెట్టి యదేచ్ఛగా దోచుకు తింటున్న తీరు ఆయా మండలాల్లో పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది,ఎక్కడివి ఈ అనుమతులు..,? ఎవరిస్తున్నారు..? ఎందుకు ఇస్తున్నారు...?ఎవరెవరికి ఇస్తున్నారు..? అనే సంగతి జగమెరిగిన సత్యం ఇక్కడ రాజకీయం ఇసుక చుట్టూ తిరుగుతుంది ఇక్కడ రాజకీయాలను ఇసుకాసురులు శాసిస్తారు.ఇక్కడ పోలీసు స్టేషన్లలో ఇసుకాసురుల దే హవా చిన్నా.. పెద్దా.. ఏ పంచాయితీ అయినా వారే సెటిల్ చేస్తారు.. అధికారులు సైతం వారి మాటలే కట్టుబడి ఉంటారు..అంతే కాదండోయ్ ఇక్కడ ఇసుక రవాణా చేసే వారిపై కేసులు నమోదు కావు ఎందుకో ఇప్పటికీ ఎవరికి అర్థం కాదు, ఏ అధికారి వచ్చినా వారి వారి లాంఛనాలు వారికి అందుతూనే ఉంటాయి.సామాన్యుడు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా వారిని పట్టించుకునే నాథుడే వుండడు కానీ ఇసుక వ్యాపారి స్టేషన్ కి ఏదైనా పని మీద వస్తే వారికి అందే మర్యాదలు చెప్పనలవి కానివని మండల ప్రజలు బాహాటంగానే చర్చించు కొంటున్నారు. చిన్న గూడూరు మండలంలో కొందరు..(కొందరు మాత్రమే) అధికారుల తీరు చాలా స్పెషల్.. వారికి ఇసుకాసురులకు ఉన్న లోపాయకారి ఒప్పందాలు బయటికి చెప్పలేం..!కొన్ని నెలలుగా ఈ మండలంలో ఎలాంటి అనుమతులు ఇసుక రవాణా కు మంజూరు కాలేదు కానీ నిత్యం ఎక్కడో ఒక చోట అడపా దడపా ఇసుక ట్రాక్టర్లు



పట్టు బడుతున్నాయి అంటే ఇసుక రవాణా సాగుతుంది అనటానికి ఇదే కదా సాక్ష్యం..!మరి కొన్ని మాత్రమే ఎందుకు పట్టుబడుతున్నాయి,మిగతా వాటి సంగతేమిటి..? అందుకు అధికారులకు ఇసుకాసురులకు మధ్య లోపాయకారి ఒప్పందమే కారణమని అందుకు స్టేషన్లో ఓ ప్రైవేట్ వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నారని ఏదైనా అతగాడి వ్యవహారం మరియూ విన్యాసాలు త్వరలో ఉన్నతాధికారుల ముందుకు తీసుకు వస్తామని ప్రజలు భాహాటం గానే చర్చించు కొంటున్నారు.దీనిపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకుని ఆకేరు నుంచి ఇసుక రవాణా అరికట్టి అక్రమ రవాణా పొత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# శివాలయాల్లో అన్నదానం.. రాణాకలాన్‌లో కుస్తీ పోటీలు..







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో ని పలు గ్రామాలలో గల శివాలయాల్లో మహా శివరాత్రి పర్వదినం పురస్క రించుకొని శివరాత్రి మరుసటి రోజు శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తుల సౌకర్యం మేరకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. మండలంలోని వడ్డేపల్లి,వీరభద్ర గుడి, ఆదేశ్ లింగ ఆశ్రమ,లక్ష్మీ నరసింహస్వామి శివాలయంలో భక్తుల సౌకర్యం మేరకు అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు.అదేశ్ లింగం శివాలయం వద్ద జాతర ఏర్పాటు చేయడంతో ఎడపల్లి గ్రామానికి చెందిన భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యం మేరకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.అలాగే రాణాకలాన్ గ్రామ శివారులో గల శివాలయంలో నేటితో ఉత్సవాలు ముగిశాయి. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహించారు దూర ప్రాంతాల నుండి మల్లయోధులు కుస్తీ పోటీలో పాల్గొనడానికి తరలివచ్చారు.కుస్తీ పోటీలో విజేతగా నిలిచిన మల్లయోధులకి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నగదును అందజేశారు.ఈమేరకు శివాలయం వద్ద జాతర కొనసాగింది.ఆలయం వద్ద దుకాణ సముదాయాలు వెలిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎడపల్లి ఎస్ఐ విక్రమ్ ఆధ్వర్యంలో పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఆకుల సురేష్, పాల్ద శ్రీనివాస్, బిల్లా అనిల్, రాజారెడ్డి,యాదగిరి గౌడ్, పెద్దలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో స్త్రీ పాత్ర వెలకట్టలేము

**ప్రిన్సిపాల్ శ్రీమతి విజయ కుమారి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

పిఆర్‌టియు టిఎస్ ఖమ్మం జిల్లా శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6, 7 తారీఖులలో ఆటల పోటీలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించనైనది. రెండు రోజులు నిర్వహించిన ఆటలలో గెలుపొందిన మహిళా ఉపాధ్యాయులకు ఈరోజు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం పిఆర్‌టియు .టి ఎస్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి విజయకుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే సమాజం సన్మార్గంలో నడుస్తుందని, ముఖ్యంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నటువంటి మహిళలు విద్యార్థులని ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ వారికి సూచనలు, సలహాలు అందిస్తూ సన్మార్గంలో నడవడానికి కారకులు కావాలనికోరారు . సమా వేశానికి విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ కావ్యాచంద్ యాలమూడి మాట్లాడుతూ మహిళలు ఈ మధ్యకాలంలో తరచుగా వ్యాధులకు గురవుతున్నటువంటి షుగర్, బిపి, థైరాయిడ్ వ్యాధులపై మహిళా ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం ఆటలలో గెలుపొందిన మహిళా ఉపాధ్యాయులకు




బహుమతులు అందజేయనైనది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హారిత మాట్లాడుతూ మూడు రోజులు పాటు మహిళా దినోత్సవ సంబరాలు సంఘం ఆధ్వర్యం లో నిర్వహించటం గొప్ప సంతోషాన్ని, ఆనందాన్ని అనుభూతిని కలిగించిందని తెలిపారు. 25 మార్చిలోపు పదవి విరమణ పొందే మహిళా ఉపాధ్యాయులను సంఘం ఆధ్వర్యం లో ఘనంగా సత్కరించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు జయమ్మ, హారిత, సుమతి, సునీత ,భారతి, ఝాన్సీ, రెహనా, అన్నపూర్ణ, రాజ కుమారి, సునీల. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు మధు, రంగారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎలమంచి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ రావు, సుదర్శన్, రమణారావు, సైదుబాబు, హుస్సేన్, సోమ్లా నాయక్, కందల వెంకట నరస య్య పెద్ద సంఖ్యలో మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువతను మత్తుకు దూరంగా ఉంచండి

**మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

కోల్ బెల్ట్ ప్రభావిత ప్రాంతమైన మందమర్రి సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో యువత ఎక్కువగా మొత్తం చెడు వ్యసనాలకు, మత్తుకు బానిస అవుతున్నారని, యువత తల్లిదండ్రులు, సంరక్షకులు వారి నడవడికపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి సూచించారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చెడు వ్యసనాలకు యువత బానిసై వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. సర్కిల్ పరిధిలో మత్తు పదార్థాల నిలువరించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అక్రమంగా మత్తు పదార్థాలను ఎవరు వినియోగించిన, అమ్మిన, సరఫరా చేసిన వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యువకుల తల్లిదండ్రులు సైతం యువకులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, మత్తు పదార్థాలకు వారు దూరంగా ఉండేలా చేసి, వారి బంగారు భవిష్యత్తులకు బాటలు వేయాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, జాగ్రత్త వ్యవహరిస్తూ, సైబరు మోసాలకు గురికాకుండా శ్రద్ధ వహించాలని సూచించారు. అదేవిధంగా సర్కిల్ పరిధిలో



ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (10-03-24)F_times of varha main (13-2).qxd 3/10/2024 6:05 AM Page 3



# న్యాయసేవ సంస్థ సేవలు చిరస్మరణీయం

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు జస్టిస్ సామ్ కోషి, జస్టిస్ శ్రీసుధ, జస్టిస్ తుకరాంజీ**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతకు ప్రశంస పత్రం అందజేసి శుభాకాంక్షలు**

**మరిన్ని సామాజిక కార్యక్రమాలకు చేయూతనిస్తామని వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యాయవిజ్ఞాన సదస్సులు, సామాజిక చైతన్య కార్యక్రమాలకు చేయూతను అందిస్తామని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక చైర్మన్ జస్టిస్ సామ్ కోషి, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీసుధ, జస్టిస్ తుకారాంజీ తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని జస్టిస్ సామ్ కోషి నివాసంలో సహచర హైకోర్టు న్యాయమూర్ధులు జస్టిస్ శ్రీసుధ, జస్టిస్ తుకారాంజీ లతో కలిసి నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాలకు ప్రశంసపత్రం అందజేశారు. బాలికల, మహిళల ఆత్మరక్షణలో భాగంగా తైక్వాండో తో పాటు ఇతర ఆత్మరక్షణ పద్దతులను సామాజిక స్ఫూర్తిగల వ్యక్తులు, వర్గాలతో కలిసి నేర్పించడం చిరస్మరణీయంగా నిలిచి ఉంటాయని అన్నారు. నిజామాబాద్ లో మార్చి 3న 11 వేల మంది బాలికలు, మహిళలతో తైక్వాండో లాంటి ప్రదర్శనను ప్రదర్శించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకోవడం న్యాయసేవ సంస్థ చరిత్రలోనే ప్రముఖఘట్టంగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. న్యాయసేవల ప్రాధికార చట్టం న్యాయమూర్తుల ను న్యాయార్ధుల సేవల కోసం వారి దరికి దగ్గర చేస్తున్నదని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆదర్శవంతమైన, ప్రగతి శీలక, స్ఫూర్తిదాయక కార్యక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తామని వారు తెలిపారు. ప్రశంసపత్రం అందజేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థ సభ్య కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సంస్థ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, సంస్థ సిబ్బంది సుమలత, భరత్, లక్ష్మణ్, నాగేందర్ పాల్గొన్నారు.

## కాచాపూర్‌లో వీరేశ్వర ఆలయంలో అన్న పూజ

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఉన్న వీరేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్న పూజ నిర్వహించారు. ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ బాల్ ప్రకాష్ దంపతులు. ఆలయంలో శివలింగాన్ని ఆవుపాలతో శుద్ధి చేశారు. అనంతరం స్వామివారిని అన్నంతో స్వామివారికి అలంకరణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం దంపతులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం లోని దుర్గి గ్రామ శివారులోని సోమలింగేశ్వర ఆలయ ఆవరణలో మహాశివరాత్రి ఉపవాస దీక్షల విరమణ భక్తుల కోసం పోచారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో మాజీ శాసనసభాపతి, ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం శంభు రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి తో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా సంగారెడ్డి

**యూత్ అధ్యక్షునిగా అన్వేష్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మర్కల్ మాజీ సర్పంచ్ జూకంటి సంగారెడ్డి, యూత్ అధ్యక్షునిగా అన్వేష్ గౌడ్ ని ఎల్లారెడ్డి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నియమించారు. అధ్యక్షునిగా ఎన్నికైన సంగారెడ్డికి ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించారు. మండల అధ్యక్షునిగా నియమించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. మర్కల్ గ్రామ సర్పంచిగా ఎన్నో సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నాయకులను, కార్యకర్తలను కలుపుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపె లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మహిళా ఉద్యోగుల సేవలు ఆదర్శం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

మహిళా ఉద్యోగులు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని ఎంపీపీ గాల్ రెడ్డి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాతోసత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్ రెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, ఎం పి ఓ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలోని పాతశివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్, జీవిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం, కూకట్పల్లి లోని పాతశివాలయం, ఏ వి బి పురం, మూసాపేట, నియోజకవర్గంలోని వివిధ శివాలయాలలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, అభిషేకం, అర్చనలు చేసిన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ భోళాశంకరుడి దయవలన సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుదర్శన్, మేకల రమేష్, ప్రవీణ్, పాల్గొన్నారు..



## కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోట గల్లి లో నిర్మించిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణం లో శనివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం, తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, అమ్మ స్వాములు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## నల్లగండ్ల సోమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**స్వామివారిని దర్శించుకున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలోని సోమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆ పరమేశ్వరునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబద్ధతకు,అచంచల విశ్వాసానికి,త్యాగానికి ప్రతీకగా ఉపవాస ధీక్షలతో,జాగారాలతో శివరాత్రి పండుగను హిందువులు జరుపుకుంటారని, సృష్టి లయకారునిగా శివున్ని భక్తి ప్రపత్తులతో కొలుచుకుంటారని తెలంగాణ ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఆ మహాశివుడు ఆయురారోగ్యాలను, సుఖ సంతోషాలను ప్రసాదించాలని జగదీశ్వర్ గౌడ్ ఆ పరమేశ్వరుడిని వేడుకున్నానన్నారు.

## అన్నారంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సీఎం ఏ నుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో ఇప్పటికే పలు గ్యారంటీలను సీఎం అమలు చేశారన్నారు. ఈ మధ్యనే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీని నెరవేర్చారన్నారు. గ్రామంలో పలువురికి జీరో బిల్లులను అందజేసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్



మండలంలోని బాగిర్తిపల్లిలో గృహ జ్యోతి పథకాన్ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు ప్రారంభించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. 200 యూనిట్లు కరెంటు వాడుకునే వారికి జీరో బిల్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావును జిల్లా సేవదళ్ అధ్యక్షులు బొంబోతుల లింగ గౌడ్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సంపత్ గౌడ్, ఎంపీటీసీ రాములు మర్యాదపూర్వకంగా కలిశారు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
10-03-2024


## నూతన సిఐ,ఎస్ఐ లను సన్మానించిన సిపిఐ నేతలు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

మందమర్రి సర్కిల్ నూతన సిఐ గా కే శశిధర్ రెడ్డి, పట్టణ నూతన ఎస్ఐ గా ఎస్ రాజశేఖర్ లు బాధ్యతలు స్వీకరించిన వారి ఇరువురని శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ సిపిఐ, ఏఐటీయూసి నేతలు వారిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహుకరించారు. అదేవిధంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ నూతన కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు ను సైతం ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలుపుతూ, మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు భీమనాధుని సుదర్శన్, మిట్టపల్లి శ్రీనివాస్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిపిఐ పట్ట కార్యదర్శి కామెర దుర్గారాజ్, సహాయ కార్యదర్శి బండారి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంథోని దినేష్, జెట్టి మల్లయ్య, సుదర్శన్ రెడ్డి, సుంకర శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాతంత్ర విప్లవ యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్

**సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథ జిల్లా ప్రధాన కార్యదర్శి వనమాల కృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 8వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో విప్లవ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ... ప్రజాతంత్ర విప్లవ స్వాప్నికుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం, ప్రజాపంతా నిర్మాణం కోసం 43 సంవత్సరాల సుదీర్ఘ జీవితాన్ని అజ్ఞాతంలో గడిపారన్నారు. కామ్రేడ్ రవన్న జీవితం కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలో ఒక ప్రక్క నిరుద్యోగం, పేదరికం, అసమానతలతోపాటు, సకల రంగాలలో సంక్షోభాలు ఎదురవుతున్నాయన్నారు. మరోప్రక్క మత ఉన్మాదం, మత విద్వేషం కట్టలు తెంచుకుని ప్రజల మీద స్వైర విహారం చేస్తున్నదన్నారు. ప్రగతి నిరోధక, సంకుచిత భావజాలం మనుషులను ఉన్మాదులుగా మార్చుతున్నదన్నారు. తిండి మీద, కట్టుబాట్ల మీద, స్వేచ్ఛా హక్కుల మీద, భావ ప్రకటనల మీద ఆంక్షలు, నిషేధాజ్ఞలను విధిస్తున్నదన్నారు. మొత్తంగా స్వాతంత్రోద్యమం రూపొందించుకున్న రాజ్యాంగాన్నే ధ్వంసంచేసి, మనువాద రాజ్యాంగ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. విద్య, సంస్కృతి, చరిత్ర, వివిధ పౌర ప్రజాస్వామిక సంస్థలనూ, వ్యవస్థలనూ మొత్తం కాషాయీకరించి జర్మనీ తరహా నాజీయిజంను దేశంలో తీసుకవచ్చే యత్నాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రధాన మీడియా, సోషల్ మీడియాల నుంచి న్యాయ వ్యవస్థ దాకా అన్ని వ్యవస్థలను మోడీ ప్రభుత్వం నియంత్రిస్తున్నదన్నారు. అదానీ, అంబానీ లాంటి కొద్దిమంది కార్పొరేట్ల, అమెరికా లాంటి సామ్రాజ్యవాదుల బడా పెట్టుబడి, ఫైనాన్స్ క్యాపిటల్తో మోడీ, షాల పాలన దేశంలో ఫాసిజానికి బాటలు పరిచిందన్నారు. ఈ స్థితిలో ఫాసిస్టు వ్యతిరేక పోరాటం ప్రతీ ప్రజాస్వామికవాది, లౌకికవాది, కమ్యూనిస్టుల కర్తవ్యం కావాలన్నారు.దేశ భక్తియుత శక్తులతో, ప్రజాస్వామికవాదులతో ఫాసిస్టు వ్యతిరేక పోరాట కర్తవ్యాలను నిర్దేశించుకుని ఐక్య పోరాటాలు నిర్మిద్దామన్నారు. అదే కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు కే. యాదగిరి, డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, సహాయ కార్యదర్శి సీ.హెచ్ సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు రాజేశ్వర్, మోపాల్ మండల కార్యదర్శి డి. గంగమల్లు, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు లింగం, సాయిరెడ్డి, వివిధ ప్రజాసంఘాల నాయకులు భాస్కర స్వామి, లలిత, లింగం, గంగారం, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మహత్య చేసుకున్న పేద రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం

**ముఖ్యఆతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐ టీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లిలో వివేకానంద సేవ సమితి చైర్మన్ సి హెచ్ హన్మంతరావు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవడానికి వారికీ ఆర్థిక సహాయం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఆతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐ టీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాంతా బయోటెక్నీక్స్ చైర్మన్ కె వి వరప్రసాద రెడ్డి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటి మంత్రి మాట్లాడుతూ రైతు కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వివేకానంద సేవా సమితి చెర్మన్ హన్మంతరావు ని అభినందిస్తు, ఇలాంటి కార్యక్రమం మున్ముందు రాకూడదని, ఎందుకంటే రైతులు ఇకముందు ఆత్మహత్యలు చేసుకోకూడదు అని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎలక్షన్స్ లో ప్రజలందరూ సహకరించాలని కోరారు. మరింత ప్రజలకు సేవ చేస్తాం. అనేక సంక్షేమ పథకం తీసుకొస్తామని ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు...

## కనుల పండువగా శ్రీ ఏక చక్రేశ్వర స్వామి వారి శోభాయాత్ర..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర స్వామి వారి శోభాయాత్రను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించిన శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణం, రాత్రి నిశిత పూజ కనుల పండువగా చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు భక్తి గీతాలతో ప్రభలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా శనివారం స్వామి వారి శోభాయాత్రను మేళ తాళాల మధ్య భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ, శివ ల వేద మంత్రోచ్చారాణాల నడుమ బోధన్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి చేతుల మీదుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. శ్రీ చక్రేశ్వర శివాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర పట్టణంలోని పోస్ట్ ఆఫీస్,రెంజల్ బేస్,ద్యాకం గల్లీ,తట్టికోట్,హనుమాన్ మందిరం నుండి శ్రీ ఏక చక్రేశ్వర శివాలయానికి చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీందర్ గుప్తా, ఏసీపీ శ్రీనివాస్, సీఐ వీరయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, పిట్ల సత్యం, శ్రీకాంత్ గౌడ్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కర్నె హన్మంత్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, జూనియర్ అసిస్టెంట్ రాములు, ఆలయ ధర్మకర్తలు రాములు, రమేష్, మహేష్, లింగం, భూమేష్,కవిత తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ డిఎస్పిని సన్మానించిన అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం

**డీఎస్పీ బాలకృష్ణారెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే అధికారి అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తాండూరు డిఎస్పీని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం ఘనంగా సన్మానించారు. శనివారం తాండూరు డిఎస్పి కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ బాలకృష్ణారెడ్డిని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ, డీఎస్పీ బాలకృష్ణారెడ్డి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే అధికారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ రిపోర్టర్ లక్ష్మణ్, న్యూస్ 1 తెలుగు రిపోర్టర్ బాలరాజ్, వ్యాపారులు పర్సమల్ రాజ్ పురోహిత్, తేజ రామ్ చౌదరి, ప్రభు రాం చౌదరి, నారాయణ లాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సీ ,ఎస్టీ, బీసీ, కేజీబీవీ, గురుకుల సంక్షేమ హాస్టలల్లో వెంటనే (ఏ.సీ.బీ) అధికారులు దాడులు నిర్వహించాలి

**(ఏ.ఐ.ఎస్.బీ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జిల్లాలో ఉన్న (ఎస్.సీ,ఎస్.టీ,బీ.సీ,కేజీబీవీ గురుకులల్లో) ఉన్న అన్ని సంక్షేమ వసతి గృహలల్లో (ఏ.సీ.బీ) జిల్లా అధికారులు వెంటనే దాడులు నిర్వహించాలని (ఏ.ఐ.ఎస్.బీ) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ సంక్షేమ వసతి గృహాలను నడుపుతుంటే కొంత మంది హాస్టల్ అధికారులు ఇదే తడవుగా లక్షలాది రూపాయలు మెక్కేస్తునరాని ఆయన మండిపడ్డారు.సంక్షేమ హాస్టళ్లపై (ఏ.సీ.బీ) అధికారులు దాడులు నిర్వహించి అవినీతి అధికారులపై ఉక్కుపాదం మోపాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో ఉమ్మడి జిల్లాలో సంక్షేమ హాస్టళ్లపై (ఏ.సీ.బీ) అధికారులు దాడులు చేసినపుడు ఎన్నో అవినీతి అక్రమాలు బయట పడ్డాయాని ఆయన తెలిపారు.సంక్షేమ హాస్టలల్లో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో ఇట్టే తెలుస్తుందని ఆయన పేర్కొన్నారు.జిల్లా ఉన్నత అధికారులు ఆయా సంబంధిత వార్డెన్లు,ఎస్.ఓ.లు,గురుకుల ప్రిన్సిపాలు,వార్డెన్ ల నుంచి నేల నేల మామూళ్లు తీసుకుంటూ పేద విద్యార్థుల పొట్ట కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే గతంలో నిర్వహించిన (ఏ.సీ.బీ) దాడుల మాదిరాగానే ప్రస్తుతం కూడా ఈ సారి దాడులు నిర్వహించాలని ఆయన అధికారులనూ విజ్ఞప్తి చేశారు.అన్ని హాస్టలల్లో ఏసీబీ దాడులు నిర్వహించి అక్రమార్కుల అక్రమాలు లెక్కతీయాలని ఆయన కోరారు.కావున వెంటనే (ఏ.సీ.బీ) అధికారులు జిల్లా స్థాయి అధికారులపై,సంక్షేమ హాస్టలపై ఓ కన్ను వేసి దాడులు నిర్వహిస్తే పేద మధ్యతరగతి విద్యార్థులకూ మేలు చేసిన వారవుతారని ఆయన తెలిపారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ సన్నిధిలో మహా అన్నదానం

**అధిక సంఖ్యలో ఉపవాస దీక్షవిరమించిన శివ భక్తులు**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములోగల శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణములో విడిసి ఆధ్వర్యంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భముగా, శివభక్తులు ఉపవాసదీక్ష చేపట్టారు. భక్తులు శుక్రవారం ఉపవాసదీక్ష చేపట్టి, రాత్రంతా భక్తి భజనలతో జాగారం చేశారు. శనివారం ఉదయం స్నానమాచారించి వీర బ్రంహేంద్రస్వామివారిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. విడిసి ఏర్పాటు చేసిన మహా అన్నదానంలో ఉదయం 8-00 నుండి ఉపవాస దీక్ష విరమించారు.విడిసి అధ్యక్షులు నరేందర్, వారి, విడిసి సభ్యులతో కలిసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చల్లటి మంచినిటి సౌకర్యం, శామియానాలు ఏర్పాటుచేశారు. అన్నదాన్న కార్యక్రమము అనంతరం భక్తులు ఆలయప్రాంగణములో వెలసిన దుకాణ సముదాయములో పిల్లలకు ఆటవస్తువులు, తినుబండారాలు కొని ఇంటిముఖం పట్టారు. ఈ కార్యక్రమములో, గ్రామయువకులు, గ్రామ పెద్దమనుసులు పాల్గొని విజయవంతం చేశారు.

## పివిఆర్ను పరామర్శించిన మాక్లూర్ కాంగ్రేస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల కాంగ్రేస్ నాయకులు, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ పోద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని శనివారం పరామర్శించారు. పి వి ఆర్ నానమ్మ ఇటీవల మరణించటంతో మాక్లూర్ కాంగ్రేస్ నాయకులు, ఆర్మూర్ లోగల ఆయన నివాసనికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమములో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్, మండల మీడియా ఇంచార్జ్ జైల్ సింగ్, యువనాయకుడు సురునిడ అనీల్, వినయన్న అభిమాని రవి గౌడ్, స్వామి ఇతనాయకులు యున్నారు.

## చింతకాని మండలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలంలో ఆదివారం మధ్యానం 3 గంటలకుతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి , ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. పొద్దుటూరు నుంచి పాతర్లపాడు రోడ్డు, రాఘవపురం నుంచి స్టేడియం రోడ్డు, రాఘవాపురం నుంచి అల్లిపురం రోడ్డు, రాఘువాపురం నుంచి లచ్చగూడెం రోడ్డు. కావున మండల కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పై కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కోరినారు.

## విద్యార్థులు కలిసి మెలిసి ఉండాలి

**పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హాస్టల్ విద్యార్థులు జూనియర్, సీనియర్ అనే తేడాలేకుండా కలిసి మెలిసి ఉండాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులను కోరారు. బోధన్ లో బీసీ హాస్టల్ ఘటన నేపథ్యంలో డిచ్పల్లి మండల కేంద్రంలో ఉన్న హాస్టల్లో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు గొడవలకు దూరంగా ఉంటూ చదువుకోవాలని, ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత హాస్టల్ వార్డెన్ కు చెప్పాలని, ఇంటర్ విద్యార్థులు పరీక్షల్లో రాణించాలని, కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ సంబంధించిన మెటీరియల్ పి.డి. ఎస్.యూ విద్యార్థి సంఘం తరపున పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యూ నాయకులు రవీందర్, అక్షయ్, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (10-03-24)F_times of varha main (13-2).qxd 3/10/2024 6:05 AM Page 5



# భువనగిరి జిల్లాను రావి నారాయణరెడ్డి జిల్లాగా నామకరణం చేయాలి

**ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి**

**భారతదేశ చట్టసభల్లో ఈబీసీ, ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి**

**నవ సంరక్షణ సమితి నాయకులు డిమాండ్**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన భూస్వామ్య కుటుంబంలో 5 జూన్ 1908 రావి నారాయణరెడ్డి జన్మించాడు. అతను హైదరాబాదులోని నైజం కళాశాలలో విద్య అభ్యసిస్తూ, రెడ్డి హాస్టల్ లో ఉంటూనే ప్రజా జీవితంలో ఉండే నాయకులు సిద్ధాంతపరంగా ఐక్య సంఘటన భావాలను అలవర్చుకునే ప్రజాస్వామ్యవాదులుగా ప్రజల్లో నిరూపించుకోవాలని అలనాడు రావి నారాయణరెడ్డి పిలుపు ఇచ్చారని బొల్లెపల్లి నవ సంరక్షణ సమితి నాయకులు సినీ నిర్మాత పంజాల జైహింద్ గౌడ్, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, సర్వాయి పాపన్న సేవా సమితి అధ్యక్షులు పరిటాల రవి అలియాస్ కప్పల రావి, రావి నారాయణరెడ్డి మనవరాలు ప్రతిభా రెడ్డిలు పిలుపునిచ్చారు. యాదాద్రి భువన గిరి జిల్లా బొల్లెపల్లి గ్రామంలో నవ సంరక్షణ సమితి రావి నారెడ్డి స్మారకార్థం బొల్లెపల్లి గ్రామ పరిధిలో ఆయన పేరుతో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రావి నారాయణరెడ్డి మెమోరియల్ నేషనల్ ఫౌండేషన్ పురస్కారాన్ని ఏర్పాటు చేసినట్లు భువనగిరి జిల్లాను రావి నారాయణరెడ్డి జిల్లాగా నామకరణం చేయాలని వారు డిమాండ్ చేస్తూ ఒక్కరోజు దీక్షను చేపట్టిన వారికి రావి నారాయణరెడ్డి మనవరాలు ప్రతిభ రెడ్డి దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. అంతేగాక భారత పార్లమెంట్లో సమాజం లో అత్యధిక శాతం కోట్లు కలిగి ఉన్న బీసీలకు, ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీలకు అగ్రవర్ణాలకు కేటాయి స్తున్న సీట్ల తరహాలో బిసి లకు కూడా తగినన్ని సీట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఆంధ్ర మహాసభను ప్రారంభించి గ్రామీణ వామపక్ష సాయిధ పోరాట పరివర్తన చెందిన గొప్ప నాయకుడు అయ్యాడని కొనియాడారు. రావి నారాయణరెడ్డి 1930లో దేశవ్యాప్తంగా మహాత్మాగాంధీ ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన ఉప్పు సత్యాగ్రహ పోరాటంలో పాల్గొన్నారు. అదే సంవత్సరంలో బ్రిటిష్ పాలకులు మహాత్మా గాంధీని అరెస్ట్ చేయడంతో నిరసనగా నిజాంబాద్లో ఏర్పాటు చేసిన మహాసభలో భాగస్వామ్యం కృష్ణ వ్యతిరేకంగా గల మెత్తాడు. భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్ ఆర్య సమాజ్ కమ్యూనిస్టులతో కలిసి వ్యతిరేక ఉద్యమాన్ని నిర్వహించారని నాయకులు వివరించారు. 1931లో హరిజన సేవా సంఘాన్ని నెలకొల్పి రాష్ట్రవ్యాప్తంగా వంద పాఠశాలలో పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఏడవనిజం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటాలకు రావి నారాయణరెడ్డి నాయకత్వం వహించి అప్పట్లోనే జననేతగా పేరు ప్రఖ్యాతలు సాధించారని గుర్తు చేశారు. 1941 లో నిజామాబాద్ మహాసభలో 1944 లో భవనగిరి లో జరిగిన ఆంధ్ర మహాసభలో పాల్గొన్న మహా నాయకుడు అని కొనియాడారు. నాడు కాళోజి నారాయణ రావు చెప్పినట్లు వేరు తెలంగాణను తాత్వికంగా వ్యతిరేకించడంతో ఎన్నటికైనా వీర తెలంగాణ రాధిక చరిత్రలో నిలిచిపోతుందని చెప్పిన మహానాయకుడు తెలంగాణ ముద్దుబిడ్డ రావి నారాయణరెడ్డి అని వివరించారు. భారత పార్లమెంటు కు మొదటిగా జరిగిన ఎన్నికల్లో నాటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సాధించిన ఓట్ల కన్నా 6000 ఓట్లు అత్యధికంగా సాధించి విజయం సాధించిన తెలంగాణ మహా నాయకుడు రావి నారాయణరెడ్డి అని గుర్తు చేశారు. ఆయన స్మారకార్థం తను జన్మించిన బొల్లెపల్లి గ్రామ పరిధిలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి విద్యా వ్యాప్తి కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఉద్యమ నాయకులు ముక్తకంఠంతో తీర్మానం చేశారు. అదేవిధంగా ట్యాంక్ బండ్ పై రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేయాలని ఆయన మనవరాలు ప్రతిభ రెడ్డి, మనవడు రావి కుమార్ రెడ్డి లు ప్రభుత్వంతో కోరారు. రాజకీయ పార్టీలో ప్రజలను విద్య, వైద్యం, రాజకీయాల నుండి దూరం చేసి అగ్రవర్ణాలు పబ్బం కట్టుకోవాలని చూస్తున్నయని అందుకు వెనుకబడిన వర్గాలు వారు తమ ఓటు హక్కు ఆయుధంతో బుద్ధి చెప్పాలని ఎంబిజీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, దేశ స్వతంత్ర సమరయోధుడు రావి నారాయణరెడ్డి ఆశయాల సాధన కోసం నేటి యువత కృషి చేయాలని, అదేవిధంగా రావి నారాయణరెడ్డి చరిత్రను పాఠ్యపుస్తకాలలో తెలంగాణ ప్రభుత్వం చేర్చాలని ఆయన మనవరాలు ప్రతిభ రెడ్డి ప్రభుత్వంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి నారాయణ రెడ్డి బంధువు రావి వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ తెలంగాణ గాయని రాజకుమారి అలియాస్ అరునక్క. ఎస్సీ ఎస్టీ తెలంగాణ సర్పంచుల ఫోరం అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ, వరంగల్ జిల్లా వంగర మాజీ సర్పంచ్ వెంకటస్వామి తాజ్ పూర్ సర్పంచ్, హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస్, బొల్లెపల్లి గ్రామ పెద్దలు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు. రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# యూనిట్ గ్రామ్ ఇన్వెస్టిగేషన్ డివిజన్ ఫౌండేషన్ బ్రాంచ్ ప్రారంభం

**జాతీయ అధ్యక్షుడు మొహమ్మద్ తస్కిన్ అహ్మద్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



యూనిట్ గ్రామ్ ఇన్వెస్టిగేషన్ డివిజన్ ఫౌండేషన్-యు సి ఐ డి ఎఫ్ కొత్త కార్యాలయం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి, జాతీయ అధ్యక్షుడు, యుసి ఐడిఎఫ్ మహ్మద్ తస్కిన్ అహ్మద్ చేతుల మీదుగా ప్రారంభించారు. నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి మహమ్మద్ షకీర్ అలీ ఆధ్వర్యంలో నేషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంచార్జి సర్దార్ ఖాన్ ఉమెన్స్ నేషనల్ చీఫ్ కో ఆర్డినేటర్ ఫార్జియా బేగం, ఎస్ హెచ్ ఒ,1 పట్టణం, నిజామాబాద్ జిల్లా ఎంఐఎం అధ్యక్షుడు, కార్పొరేటర్ అయిజాజ్ సమక్షంలో నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని యు సిఐడి ఫౌండేషన్ కు చెందిన న్యాయవాది జునైద్ అలీ, హమీమ్, అష్వాక్, మహ్మద్ రహ్మతుల్లా ఖాన్, ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల లోని బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యు సిఐడిఎఫ్ జాతీయ అధ్యక్షుడు మహ్మద్ తస్కిన్ అహ్మద్ నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీమ్ లను తయారు చేసి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ఇతర సభ్యులను నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి మహ్మద్ షాకీర్ అలీ మెమోంటో, ఐడి కార్డు, ప్రశంసా పత్రంతో అభినందించారు. ఇల్లు, అధికారిక జంతువులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి యు -సిఐడి జిల్లా ఇంఛార్జి మహమ్మద్ షాకీర్ అలీని సంప్రదించాలని అన్నారు. మిగతా వివరాలకు సెల్ నంబర్ 8500608220 ఫోన్ చేసి యు -సి ఐ డి ఫౌండేషన్ యొక్క పనితిరు వివరాలు తెలుసుకోవాలన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న ఆర్మూర్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రములోగల వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని శనివారం,ఆర్మూర్ ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భముగా మాక్లూర్ గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు కమ్మరి నరేందర్ ,గ్రామకమిటి సభ్యులు, షాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఆయనను ఈ ఆలయ అభివృద్ధికి చేయూతకావాలని కోరగా, శానుకూలంగా స్పందించారని బీజేపీ నాయకులు తెలిపారు. కార్యక్రమములో బీజేపీ మాక్లూర్ మండల ప్రధానకార్యదర్శి మదారి రాజేశ్వర్, కోశాధికారి దేవధత్ రమేష్ నాయక్,మండల ఉపాధ్యక్షులు మామూళ్ళ రవి యాదవ్,మాక్లూర్ బీజేపీ బూత్ అధ్యక్షులు హన్మగౌడ్,. తిరుమలనరేష్ గౌడ్,కలెందర్, శివ, వెంకటరమణ, రాజేంద్రప్రసాద్ అఖిల్, అశోక్, కె రాము, జంగంసతీష్, మేకల రమణ, భూమేష్, రాములు యాదవ్, నాయకులు అనిల్ కులకర్ణి, బ్యాగరి నర్సయ్య, కుమ్మరి గంగాధర్,విడిసి అధ్యక్షులు కమ్మరి నరేందర్, సభ్యులు కల్లెడ అనిల్, మాక్లూర్ మాజీ విడిసి అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్‌లో నిజామాబాద్ రీజియన్‌కు మూడవ స్థానం

**సన్మానాలు అందుకున్న రీజనల్ మేనేజర్, డిఆర్ఎమ్ లు, డిఎమ్ లు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన " గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్ " లో నిజామాబాద్ రీజియన్ రాష్ట్ర వ్యాప్తంగా మూడో స్థానం సాధించింది. ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో దసరా, దీపావళి, క్రిస్మస్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని గత సంవత్సరం అక్టోబర్ 15 నుంచి ఈ సంవత్సరం జనవరి 22 వరకు ఈ గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రయాణికులకు సరిపడా బస్సులను ఏర్పాటు చేసి వాటిని సమర్థవంతంగా నడిపించే విధంగా చర్యలు చేపట్టడంలో నిజామాబాద్ ఆర్టీసీ డివిజన్ రాష్ట్రవ్యాప్తంగా మొదటి మూడు స్థానాల్లో నిలవడం విశేషం. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని ఆర్టీసీ కళాభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ వీసీ అండ్ ఎండి సజ్జనార్ చేతుల మీదుగా సన్మానాన్ని అందుకున్నారు. గ్రాండ్ ఫెస్టివల్ ఛాలెంజ్ లో భాగంగా సకాలానికి బస్సులు నడిపి ఈ అరుదైన గౌరవం దక్కించుకునేందుకు కృషిచేసిన డిఆర్ఎం (ఓ), డిఆర్ఎం (ఎం) డిపో మేనేజర్లు, ట్రాఫిక్, మెకానికల్, సూపర్వైజర్లు, కంట్రోలర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోవు రోజుల్లోనూ ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించడంతోపాటు ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానీ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మానం అందుకున్న వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అరుదైన సన్మానం అందుకున్న వారిలో నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కే. జానీ రెడ్డి, డిఆర్ఎం (ఓ) సరస్వతి, డిఆర్ఎం (ఎం) వి. శంకర్, బోధన్ డిపో మేనేజర్ ఎం. శ్రీనివాస్, ఆర్మూర్ డిపో మేనేజర్ ఆంజనేయులు, కామారెడ్డి డిపో మేనేజర్ ఇందిరా, బాన్సువాడ డిపో మేనేజర్ సరితా దేవి ఉన్నారు.

# శైవ క్షేత్రాలలో జాగరణ వేడుకలు.. లింగోద్భావ పూజలు.. అన్న ప్రసాదం వితరణ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాలతో పాటు పట్టణం, గ్రామీణ మండలంలోని అన్ని గ్రామాలలో గల శైవ క్షేత్రాలలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పురస్కరించుకొని జాగరణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వ హించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టారు. రాత్రి 12 గంటల వరకు జాగరణ చేసిన అనంతరం ప్రత్యేకంగా లింగోద్భావ పూజలు నిర్వహించారు. భజనలు భక్తి గీతాలతో శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మారుమోగాయి. జలాభిషేకం, పంచామృత అభిషేకం, చేపట్టి ధూప,దీప, నైవేద్యాలు, సమర్పించి శివునికి అందంగా అలంకరించి మొక్కులు తీర్చుకున్నారు. శనివారం ఉపవాస దీక్ష సందర్భాన్ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలలో భక్తులు దాతల సహకారంతో అన్న ప్రసాదం వితరణ చేపట్టారు. బాన్సువాడ పట్టణానికి అతి సమీపంలో ఉన్న సోమ లింగేశ్వర ఆలయం, శ్రీ ఆది బసవేశ్వర ఆలయం, తో పాటు సంగమేశ్వర్ చౌరస్తాలోని సంగమేశ్వర ఆలయం, అయ్యప్ప ఆలయంలోని జ్యోతిర్లింగాలు, ఇతరత్రా శైవ క్షేత్రాలలో అన్న ప్రసాద మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి శివుని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించి శివపార్వతుల కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమాకు సౌకర్యాలను ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాటు చేశారు. శివనామ స్మరణతో భక్తి గీతాలతో శైవ క్షేత్రాలు మారుమోగాయి.

# గంగానది స్నానానికని వెళ్లి వ్యక్తిమృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలపరిధి మామిడిపల్లి గ్రామపంచాయతీ గుత్ప ఎక్స్ వద్ద, కుటుంబసభ్యులతో కలిసి నివాసముండే వ్యక్తి గంగస్నానానికి వెళ్లి నీట మునిగిమృతి చెందిన ఘటన వెలుగుచుసింది. మామిడిపల్లి గ్రామస్తులు కుటుంబ సబ్యులుతెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి.మహేష్ అనేవ్యక్తి తన బావశ్రీను, తండ్రి మక్కల రెడ్డి,దండ్లబాలయ్య తో కలిసి శివరాత్రి సందర్భముగా పోచంపాడ్ వెళ్లారు. శనివారం గంగస్నానానకానిప్రక్కనేయున్న పుష్కరగాట్ లోకి వెళ్లారు.ప్రమాదవషత్తు మహేష్(24) నీటమునిగి మృతి చెందాడని తెలిపారు.

# 13న పెన్షనర్ల కుటుంబ సమ్మేళనం

**అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్రావు, మదన్మోహన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 13న బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెన్షనర్ల కుటుంబ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్ మోహన్ తెలిపారు. స్థానిక బసవ గార్డెన్ వినాయక్ నగర్ లో ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఉష తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయ రావు, ఉపాధ్యక్షుడు భోజా రావు, కోశాధికారి నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ సుదర్శన్, రాజు, నిజాంబాద్ డివిజన్ అధ్యక్షుడు హనుమాన్లు, కార్యదర్శి ప్రసాద్ రావు, జిల్లా నాయకులు దీన సుజనా, పూర్ణచంద్రరావు, జ్ఞానేశ్వర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వరున్ని శివలింగాన్ని దర్శించుకునేందుకు భారీగా తరలివస్తున్న భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామశివారు లో ఈత వనంలో బయల్పడ్డ నందీశ్వరుని శివలింగాన్ని దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా విచ్చేస్తున్నారు. మహా శివరాత్రి రోజు విగ్రహాలు బయల్పడడం తో చుట్టుపక్కల గ్రామాల్లో నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న కొందరు హనుమాన్ దీక్షా పరులు శివలింగానికి, నందీశ్వరునికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థలంలో ఆలయ నిర్మాణం చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతు న్నారు. ఈమేరకు గ్రామస్తులు భక్తులు ఆస్థలానికి వెళ్లేందుకు వీలుగా మార్గాన్ని వేయిస్తున్నారు.

# స్నానం చేయడానికి వెళ్లి నీటిలో మరణం

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



మండలంలోని పోచంపాడు మహాశివరాత్రి సందర్భంగా గంగా స్నానానికి వెళ్లి అడవి మామిడిపల్లి గ్రామానికి చెందిన మహేష్ వయసు 24 తన కుటుంబంతో కలిసి పోచంపాడు శివాలయానికి శివరాత్రి సందర్భంగా గంగా స్నానానికి వెళ్లి మరియు అతని భావ దండ్ల శ్రీను నాన్న మక్కాలా రెడ్డి మరియు దండ్ల బాలయ్య గోదావరి నది పుష్కర ఘాట్ వద్దకు చేరుకుని మక్కాల మహేష్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయినాడు వెంటనే మెండోరా పోలీస్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ యాదవ్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం తరలించినట్లు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
10-03-2024


## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నారీశక్తి శారీరక సామర్థ్యం పరుగులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



నెహ్రూ యువ కేంద్రం వరంగల్ రమేష్ నాయక్ అధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని వికాస్ క్రీడ మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్బంగా నారీ శక్తి శారీరక సామర్థ్య పరుగు కార్యక్రమం మహిళలకు 500 మీ. పరుగుపందెం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం మంచిదని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు నునావత్ రమేష్ నాయక్, కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, ప్రిన్సిపాల్ వేణు మాధవ్, పిఇటి సురేష్ పాల్గొన్నారు. అనంతరం విజేతలు మేఘన, సంగీత, రమ్యలకు బహుమతులు అందించారు.

## మూసీని ప్రక్షాళన చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)..

### దేశానికే ఆదర్శంగా హైదరాబాద్

తెలంగాణ-2050 పేరిట రాష్ట్ర అభివృద్ధి కోసం త్వరలోనే మెగా మాస్టర్‌ప్లాన్‌ను రూపొందిస్తాం. దాన్ని ప్రజల ముందుంచి.. అభ్యంతరాలు స్వీకరిస్తాం.మెట్రో రైల్‌ను మరింతగా విస్తరిస్తాం. మురికికూపంగా మారిన మూసీ ఇక్కడి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుండటమేగాక నల్లగొండ జిల్లాలో 50-60 వేల ఎకరాల్లో పంటలను కూడా బలి తీసుకుంటోంది. దీన్ని ప్రక్షాళన చేయడంతోపాటు 55 కిలోమీటర్ల పొడవునా మూసీ రివర్‌ఫ్రంట్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తాం. ఇందుకు దాదాపు రూ.50వేల కోట్లు అవసరం. కేంద్రం నిధులు ఇచ్చి సహకరించాలి.

### కబ్జాలపై ఉక్కుపాదమే

రాష్ట్రంలో కబ్జాదారులపై ఉక్కు పాదం మోపుతాం. ఎంతటి వారైనా సరే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్వీకరించి చర్యలు చేపట్టాలని హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించాం

### పాతబస్తీ మెట్రోను ఆపాలట!

నిన్న మెట్రో విస్తరణకు అసదుద్దీన్ ఒవైసీ తో కలిసి పునాది రాయి వేయగానే దాన్ని ఆపాల్సిందిగా ఒకాయన ఢిల్లీకి చెప్పిండట. వాళ్లు ఇప్పుడు దాన్ని ఆపాలని అంటున్నారు. మీకు చేయడం చేతకాకపోతే.. మేం చేసేటప్పుడు అ యినా కాళ్లలో కట్టెలు పెట్టొద్దని కోరుతున్నా. కేంద్రాన్ని ఉసిగొల్పుతూ అడ్డుకుంటున్న వారిని హెచ్చరిస్తున్నా.. అలాంటి వారిని నగరం నుంచి బహిష్కరించాల్సి వస్తుంది.

# కలెక్టర్ జర చూడండి...

### నియోజకవర్గంలో చాలా చెరువులు, కుంటలు కబ్జాకు గురయ్యాయి,వాటిని కాపాడండి..

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



దుండిగల్ చిన్న దామెర చెరువు పై జరిగిన అక్రమ నిర్మాణాలను కూలగొట్టి చెరువులను కాపాడటానికి పూనుకోవడం మాంచి నిర్ణయమని దాన్ని సీపీఐ గా స్వాగతిస్తున్నామని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. చెరువులు కబ్జాకు గురవుతున్నాయని స్థానిక సీపీఐ నాయకులు నాగేష్ 2010 లొనే కోర్టు ను ఆశ్రయిస్తే అతడిని బెదిరించి కుటుంబాన్ని ఆగం చేసారని ఇప్పుడెమో అది రాజకీయ కుట్రగా ప్రతిపక్ష నాయకులు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.దీన్ని కొందరు రాజకీయ ప్రేరేపిత చర్యలు గా అభిప్రాయ పడుతున్నారాని, అది వాస్తవం కాదని,నిజంగానే చెరువులను కాపాడటానికి తీసుకున్న నిర్ణయంగా ప్రజలు బావించాలంటే నియోజకవర్గ పరిధిలోని కబ్జాకు గురైన అన్ని చెరువులను కాపాడాలని సీపీఐ పార్టీ తరుపున పత్రికా ప్రకటనలో డిమాండ్ చేసారు. ప్రతిపక్షంలో ఉన్న, రేవంత్ రెడ్డి ని గట్టిగా ఎదుర్కొంటున్న వారి పై ఇలాంటి దాడులు చేస్తున్నారనే అభిప్రాయం పోవాలంటే నియోజకవర్గంలో కబ్జాకు గురైన జగద్గిరిగుట్ట, గాజులరామరం పరిధిలో విస్తరించి ఉన్న పరికి చెరువు,గాజులరామరం చింతల్ చెరువు,బంధం చెరువు,చర్చ్ గగిలాపూర్ లోని లక్కకుంటా కసారం చెరువు,సుభాష్ నగర్ ఫ్యాక్స్ సాగర్,నాల,సురారం లింగం చెరువు,పెద్ద చెరువు,కొత్త కుంట,ఎన్నా చెరువు,కట్టు కాలువ, వడ్డే వాని కుంట,మైబు చెరువు,చిన్న బంధం చెరువు, అంబిర్ చెరువు తదితర ఇంకా అనేక చెరువులలో నెలకొన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కాపాడితే మీకు రాజకీయం అంట కట్టారని అభిప్రాయం పడ్డారు. ఒకవేళ ఒక్క చిన్న దామెర చెరువు వద్ద హడావుడి చేసి తరువాత ఎటువంటి చర్యలు తీసుకోకుండా,ఇతర చెరువులను కాపాడకుండా అలాగే వదిలేస్తే మాత్రం ప్రజలు కచ్చితంగా అది రాజకీయ కుట్ర గా భావించి మీకు కూడా రాజకీయం అంతకట్టుతారన్నారు. కేవలం చెరువులే కాకుండా వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి, వేలాది కోట్ల విలువ చేసే భూమి గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతం అయ్యిందని సీపీఐ పార్టీ తరపున పోరాటం చేస్తూనే ఉన్నామని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు కూడా అన్యాక్రాంతం అయ్యిన చెరువులు, భూములను కాపాడుకోవడానికి కృషి చేయాలని ,దానికి సీపీఐ పార్టీ తరపున పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. రేవంత్ రెడీ కూడా బుకబ్జాదారుల పై కఠిన నిర్ణయం తీసుకుంటే ప్రజలు గత టి ఆర్ ఎస్ ప్రభుత్వానికి , కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా కనిపిస్తోందని లేకపోతే దొందు దొందే అని బావిస్తారని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు...

# భారత విప్లవోద్యమంలో చిరస్మరణీయుడు కామ్రేడ్ రాయల రవన్న

### కామ్రేడ్ రాయల రవన్న ఆశయాలను కొనసాగిద్దాం

### సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్మరణీయుడు కామ్రేడ్ రాయల రవన్న అలియాస్ సుభాష్ చంద్రబోస్ అని, ప్రజలంతా విప్లవోద్యమంలో భాగస్వాములై కామ్రేడ్ రవన్న ఆశయాలను కొనసాగించాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ పడమరకోట చమన్ లో సిపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రాయల రవన్న అలియాస్ సుభాష్ చంద్రబోస్ 8వ వర్ధంతి సందర్భంగా రవన్న చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ... దేశంలో తాడిత, పీడిత, ఆదివాసి ప్రజల రాజ్యం తీసుకురావాలని విప్లవోద్యమంలో 48 సంవత్సరాలుగా అజ్ఞాత దళనేతగా పనిచేస్తూ అనారోగ్యంతో ఎనిమిది సంవత్సరాల క్రితం అమరుడైనాడనీ గుర్తు చేశారు. దేశంలో పెట్టుబడి దారి భూస్వాముల దోపిడీ పీడన అణచివేతల నుండి ప్రజలను విముక్తి చేయడానికి, ఆదివాసీలకు భూమిపై హక్కు కల్పించడం కోసం అజ్ఞాతంలో ఉంటూ అనేక పోరాటాలు నిర్వహించిన వ్యక్తి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అడవి ఉద్యమాన్ని మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయం చేస్తూ విప్లవోద్యమ నిర్మాణ అభివృద్ధికి జీవితాంతం కృషిచేసిన గొప్ప విప్లవ రథసారధని తెలిపారు. ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా కుల మతోన్మాద ఫాసిస్టు పాలనను కొనసాగించటం వలన ప్రజల స్వేచ్ఛ, పౌరుల ప్రజాస్వామిక హక్కులు, దేశ లౌకిక వ్యవస్థ ప్రమాదంలో పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా కామ్రేడ్ రాయల రవన్న ఆశయ సాధనకై విప్లవోద్యమంలో క్రియాశీలక భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పాణి, ఐ.ఎఫ్.టి.యు. జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కట్కూరి వెంకటస్వామి, రాజేందర్, గాడిపెల్లి ప్రవీణ్, రాజు, ల్యాదల్లఎల్లయ్య, చంటి, తదితరులు పాల్గొన్నారు.




# ఆధునిక యుగంలో..
# యువత అనాగరిక ఆలోచనలు



- గుడిలో కులాంతర ప్రేమ వివాహం..
- భువనగిరి రూరల్ పోలీసులకు ఆశ్రయించిన ప్రేమ జంట.
- అత్తమామల వేధింపులకు తాళలేక పల్లెర్ల భూమిక ఆత్మహత్యయత్నం
- ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతూ భూమిక మృతి
- ఊరు విడిచి పరారైపోయిన భర్త అత్త మామలు.
- ప్రమాదం లేని మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ భర్త మనోహార్
- చీమల కొండూరు గ్రామంలో విషాదఛాయలు
- సంఘటన స్థలానికి చేరుకున్న భువనగిరి ఏసిపి రవి కిరణ్ రెడ్డి
- కేసు నమోదు చేసుకొని విచారణ







టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ప్రేమకు కులం అడ్డురాదు... నేను ప్రేమించేది నిన్ను నీ కులానికి కానే కాదు.. నీ ప్రేమలో నిమిషాలు... గంటలు.. రోజులు మారవచ్చు కానీ... నా ప్రేమ మాత్రం నా గొంతులో ప్రాణం ఉన్నన్ని రోజులు ఎన్నటికి ముమ్మాటికి మారదు. అంటూ యుగల గీతం పాడుకుంటూ సాగిన ప్రేమ ఎట్టకేలకు కులాంతర వివాహం గుడిలో ముగించుకొని భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు చేరింది. ఒకరు ఎస్సీ మాదిగ కులానికి కాగా ప్రేమించిన వ్యక్తి బీసీ కురుమ కులానికి చెందినవారుగా గుర్తించిన పోలీసులు ఇద్దరు మేజర్ కావడంతో ఏమి చేయలేక తల్లిదండ్రులను నచ్చజెప్పి ఊరికి పంపించారు. అనంతరం ఇరుకులాల మధ్య చోటు చేసుకున్న కులాంతర వ్యత్యాసాలు, కట్నాలు కానుకలు, అడ్డొస్తున్నాయి. ఇక అసలు విషయానికొస్తే . భువనగిరి మండలం చీమల కొండూరు గ్రామ మాదిగ ఎస్సీ వర్గానికి చెందిన పల్లెర్ల భూమిక ఇంటర్ అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తూ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉద్యోగం చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన వెంకటేష్ స్వరూపల కుమారుడు బిక్కూరి మనోహర్ భూమిక ఇరువురు ప్రేమించుకునే వారని తెలిసింది. ఇటీవల గుడిలో ప్రేమ వివాహం చేసుకొని వారి రువురి కుటుంబ సభ్యులతో పొంచి ఉన్న ప్రమాదం నుండి తప్పించుకోవడానికి భవాని పోలీస్ స్టేషన్లో లొంగిపోయి రక్షణ కోరారు. వీరిరువురి కులాలు వేరైనప్పటికీ మేజర్లు కావడంతో భూమిక, మనోహార్ తల్లి దండ్రులతో పాటు గ్రామ పెద్దలను పిలిపించి వారి కులాంతర ప్రేమ వివాహాన్ని విన్నవించి గొడవలు లేకుండా సర్దుకుపోయి వైవాహిక జీవితం గడపాలని ఆదేశించి ఇంటికి పంపించారు. తదనంతరం మనోహార్ భార్య భూమికను అత్త స్వరూప స్వీకరించేందుకు ఇబ్బందులు పడటమే గాక తోటి కురుమ కులస్తులు తమ కుటుంబాన్ని వెలవేసినట్లు భావించి భావించసాగారని తెలిసింది. మాదిగ కులానికి చెందిన భూమికను సూటి పోటీ మాటలతో కోడలని దూషిస్తూండగ ప్రేమించిన భర్త మనోహార్ సైతం తన తల్లిదండ్రులను ఎదిరించలేక, తోటి కులస్తుల అవమానాలను భరించలేక ధైర్యం చేసుకుని తన నిత్యం జరుగుతున్న దినచర్యలను బోనీ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లినట్లు గ్రామస్తులు ద్వారా తెలిసింది. ఈ సందర్భంగా భువనగిరి రూరల్ ఎస్సై ఇరువురి తల్లిదండ్రులతో పాటు గ్రామ సర్పంచ్ పెద్దలను పిలిపించి పంచాయతీ పెట్టారు. ఎట్టకేలకు ఇరువురి కుటుంబ సభ్యులను నచ్చచెప్పి కలిసి పోవాలని కోరారు. అంతేగాక కోడలుగా వచ్చిన భూమిక చదువుకున్న అమ్మాయిని భువనగిరిలో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగం చేస్తూ నా డబ్బులు సంపాదిస్తుందన్న విషయాన్ని మనోహార్ కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి సవ్యంగా సంసారం చేసుకోమని పంపించేశారు. అంతేకాక మనోహార్ ఉద్యోగం లేక జూలైగా తిరుగుతూ కాలం వెల్లబుచ్చుతున్న తరుణాన ప్రేమించిన అమ్మాయిని భవిష్యత్తులో మోసం చేస్తే గ్యారెంటీ ఏందన్నా విషయాన్ని గ్రామ సర్పంచ్ పెద్ద మనుషులు ఒక తొలి దశకు వచ్చి భవిష్యత్తు భరోసా కోసం మనోహార్ అత్తమామలు ఉంటున్న ఇళ్లను భూమిక పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని తీర్మానించినట్లు గ్రామ పెద్దల ద్వారా తెలిసింది. అయితే ఈ విషయాలను జీర్ణించుకోలేని మనోహార్ కుటుంబ సభ్యులు భూమికను వరకట్నం పేరుతో, కులం గాని కులం అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడన్న మనస్థాపనతో సూటిపూటి మాటలతో చదువుకున్న కూడల్ని అస్తమానం అవమానిస్తున్న తరుణాన అటు పుట్టింటి వాళ్లకు చెప్పుకోలేక కృంగిపోతూ ఉన్న సమయాల్లో కూడా గ్రామ పెద్దలు మనోహార్ తల్లిదండ్రులు పిలిపించి భూమికను మంచిగా చూసుకోవాలని ఆమె కష్టపడి మిమ్ములను పోషించే స్థాయిలో ఉందని అటువంటి వారికి కులం ఎక్కువ తప్పు అంటూ అవమానించొద్దంటూ హెచ్చరించినట్లు కూడా గ్రామస్థులు ద్వారా తెలిసింది. అయినప్పటికీ మనోహార్ కొడుకు సభ్యులు మారకపోవడంతో మనస్థాపానికి గురైన భూమిక గత్యంతరం లేక, అటు భర్తతో, ఇటు అత్తమామలను ఎదిరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిసింది. ప్రాణాపాయలు ప్రాణాపాయంలో ఉన్న పల్లెల భూమికను ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స పొందుతున్న తరుణాన కూడా ప్రాణ సమానంగా ప్రేమించిన భర్త మనోహార్ కానీ, అత్తమామలు కానీ కన్నెత్తి చూడకపోవడంతో ఎట్టకేలకు భూమిక తృది శ్వాస వీడింది.ఈ విషయం తెలుసుకున్న భర్త మనోహార్, తల్లిదండ్రులు ఇతర కుటుంబ సభ్యులు గుండాలలోని తన కుటుంబ సభ్యుల వద్దకు ఊరు విడిచి పరారైపోయారు. మనోహార్ ప్రాణాపాయం లేని మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో అక్కడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దాని, ప్రమాదం ఏం లేనట్లు డాక్టర్లు తెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సంఘటన తెలుసుకున్న రాచకొండ భువనగిరి ఏసిపి రవి కిరణ్ రెడ్డి హుటాహుటిన పోలీసు బలగాలతో చిన్న కొండూరు గ్రామానికి చేరుకున్నారు. మృతి చెందిన భూమిక ఎస్సీ వర్గానికి చెందిన కావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. భూమిక మృతికి చోటు చేసుకున్న కారణాలను వివరంగా తెలుసుకున్నారు. భూమిక మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. భూమిక భర్త మనోహార్, అతని తల్లిదండ్రులపై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని తెలిపారు. కులాంతర వివాహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న తరుణాన ఇంకా గ్రామాలలో కులాల అంతరాల మధ్య కొట్టుమిట్టాడుతున్న మూఢనమ్మకాలను తొలగించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. మనోహార్ కుటుంబ సభ్యులు కూడా గత పది సంవత్సరాల కిందట సర్వేపల్లి గ్రామం నుండి చిన్న కొండూరు గ్రామానికి తరలివచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇరు కుటుంబాల పార్టీకి పరిస్థితులు రెక్కాడితే డొక్కాడె కుటుంబాలిందని అయినప్పటికీ ఎక్కువ కులం తక్కువ కులం అన్న భావన ను గ్రామ పెద్దలు, పోలీస్ అధికారులు తొలగించి నచ్చ చెప్పకపోవడంతోనే ఇటువంటి సంఘటన చోటు చేసుకుంటున్నాయని సామాజిక కార్యకర్తలు తెలుపుతున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066